606 నామినేషన్ల తిరస్కరణ

- పరిశీలన అనంతరం 2,898 ఆమోదం
- అధికంగా గజ్వేల్‌లో 114 నామినేషన్లు
- ఉపసంహరణకు నేడు చివరి గడువు
- కాంగ్రెస్‌ను వెన్నాడుతున్న రెబల్స్

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): స్క్రూటినీ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 606 నామినేషన్లను తిరస్కరించినట్టు ఎన్నికల కమిషన్ మంగళవారం ప్రకటించింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు 119 నియోజకవర్గాల నుంచి మొత్తం 3,504 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో 2,898 నామినేషన్లకు ఈసీ ఆమోదం తెలిపింది. తిరస్కరణకు గురైనవాటిలో అత్యధికంగా మేడ్చల్ నియోజకవర్గంలో 38, ఆర్మూర్‌లో 27, చెన్నూరు, జుక్కల్‌లో 24 చొప్పున ఉన్నట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. అత్యధికంగా గజ్వేల్ నియోజకవర్గం నుంచి 114, మేడ్చల్‌లో 67, కామారెడ్డిలో 58, ఎల్బీనగర్‌లో 57, మునుగోడులో 50 మంది పోటీ పడుతున్నారు. అత్యల్పంగా నారాయణపేట నియోజకవర్గంలో ఏడుగురు, బాల్కొండలో తొమ్మిది మంది పోటీలో ఉన్నారు. మొత్తం 27 నియోజకవర్గాల్లో 30కి పైగా నామినేషన్లు నమోదయ్యాయి.

నేటితో ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ

మంగళవారం నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ మొదలైంది. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ గడువు ముగియనున్నట్టు అధికారులు తెలిపారు. అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ఎన్నికల కమిషన్ నియోజకవర్గాలవారీగా అధికారికంగా ప్రకటిస్తుంది. ఆ తర్వాత అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను కేటాయిస్తుంది. గుర్తుల కేటాయింపులో జాతీయ, ప్రాంతీయ పార్టీలకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది. ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఎలక్షన్ కమిషన్ గుర్తించిన జాబితాలోని గుర్తులను కేటాయిస్తుంది. ఒకవేళ ఒకే గుర్తు కోసం ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పోటీపడితే డ్రా తీస్తారు. గుర్తుల కేటాయింపు పూర్తయిన అనంతరం నమూనా బ్యాలెట్‌ను నియోజకవర్గాలవారీగా ఎన్నికల కమిషన్ విడుదల చేయనున్నది. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమంలో పొందుపరుస్తారు.

కాంగ్రెస్‌కు రెబల్స్ భయం

కాంగ్రెస్ పార్టీని తిరుగుబాటు అభ్యర్థుల భయం వెన్నాడుతున్నది. పార్టీ టికెట్ లభించని పలువురు నాయకులు రెబల్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ముఖ్యంగా సూర్యాపేట, బోథ్, వైరా, ఇబ్రహీంపట్నం, ఆదిలాబాద్, వరంగల్ వెస్ట్, మిర్యాలగూడ, నర్సాపూర్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 10 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు రెబల్ అభ్యర్థుల బెడద అధికంగా ఉన్నది. వారి చేత నామినేషన్లను ఉపసంహరింపజేసేందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్‌ఠాక్రే, నాయకులు విష్ణునాథ్, మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు చర్చలు సాగిస్తున్నప్పటికీ రెబల్స్ మెత్తబడలేదని తెలుస్తున్నది. దీంతో ఏమి చేయాలో పాలుపోక అధిష్ఠానం పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. బుధవారంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తున్నా రెబల్స్ మెట్టుదిగకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు హైరానా పడుతున్నారు. ఆయా రెబల్స్ బరిలో కొనసాగితే తమకు తీవ్ర నష్టం తప్పదని పార్టీ అధికారిక అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

మంత్రి మల్లారెడ్డి నామినేషన్ ఆమోదం

- ఈసీఐ మార్గదర్శకాల మేరకే నిర్ణయం
- మేడ్చల్ రిటర్నింగ్ అధికారి: రాజేశ్

మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థిగా మంత్రి చామకూర మల్లారెడ్డి నామినేషన్‌ను ఈసీఐ మార్గదర్శకాల ప్రకారమే ఆమోదించినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్‌కుమార్ తెలిపారు. నామినేషన్ల తర్వాత మల్లారెడ్డి విద్యార్హతలపై దాఖలైన కౌంటర్ అఫిడవిట్‌పై మంగళవారం ఆయన వివరణ ఇచ్చారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ మేడ్చల్ నియోజకవర్గ సాధారణ పరిశీలకుడి సమక్షంలో నిర్వహించినట్టు తెలిపారు. రిటర్నింగ్ అధికారి మాన్యువల్‌లోని పారా 6.10.1(ఐవీ) ప్రకారం నిర్దేశించిన అఫిడవిట్‌ను పూర్తిగా నింపిన కారణంగా నామినేషన్‌ను తిరస్కరించకూడదని పేర్కొన్నారు. రిటర్నింగ్ ఆఫీసర్స్ మాన్యువల్‌లోని మంత్రి సీహెచ్ మల్లారెడ్డి దాఖలు చేసిన నామినేషన్లు, అఫిడవిట్లను ఈఎస్ఐ ఆదేశాల మేరకు ఆర్‌వో నోటీస్ బోర్డులో పెట్టినట్టు, ఈఎస్ఐ వైబ్‌సైట్‌లో కూడా నమోదు చేసినట్టు వెల్లడించారు. 8వ తేదీన 2 సెట్లు, 9న రెండు సెట్ల నామినేషన్లతో పాటు అఫిడవిట్లు దాఖలు చేసినట్టు వివరించారు. అన్ని పరిశీలనలు పూర్తయిన తర్వాతే ఈఎస్ఐ మార్గదర్శకాల ప్రకారం అమోదించినట్టు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

571 కోట్ల సొత్తు సీజ్

ఇప్పటివరకు దొరికిన మొత్తం ఇది

హైదరాబాద్/సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన తనిఖీల్లో భాగంగా అక్టోబర్ 9వ తేదీ నుంచి మంగళవారం (నవంబర్ 14వ తేదీ) ఉదయం 9 గంటల వరకు రూ.198.30 కోట్ల నగదు సహా మొత్తం రూ.571.80 కోట్ల విలువైన సొత్తును సీజ్ చేసినట్టు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం 9 నుంచి మంగళవారం ఉదయం 9 గంటల వరకు 2.55 కోట్ల నగదు సహా రూ.12.88 కోట్ల విలువైన సొత్తును సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎఫ్ఎస్టీ, పోలీస్, ఎక్సైజ్, ఎస్ఎస్టీ అధికారులు ఏర్పాటుచేసిన 18 ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టుల వద్ద మంగళవారం వరకు రూ.53.18 కోట్ల నగదు, బంగారం తదితర సామగ్రిని సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు.

అక్టోబర్ 9 నుంచి మంగళవారం వరకు సీజ్ చేసిన నగదు, సొత్తు

నగదు - రూ.198,30,76,554
మద్యం- రూ.85,75,85,479
మత్తు పదార్థాలు - రూ.32,43,03,209
బంగారం, వెండి ఆభరణాలు - రూ.178,81,56,899
చీరలు, కుక్కర్లు, వాహనాలు, క్రీడాసామగ్రి తదితర - 76,49,76,850
మొత్తం- 571,80,98,991

ఈసీకి నోటీసులు

తెలంగాణ యువశక్తి పార్టీకి ఉమ్మడి గుర్తు కేటాయించక పోవడంపై వివరణ కోరిన హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 14, (నమస్తే తెలంగాణ): తెలంగాణ యువశక్తి పార్టీ అభ్యర్థులకు ఉమ్మడి గుర్తు కేటాయించకపోవడంపై కేంద్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఉమ్మడి గుర్తు కేటాయించేందుకు నిరాకరిస్తూ అక్టోబర్ 20న ఈసీ జారీ చేసిన ఉత్తర్వులను ఆ పార్టీ అధ్యక్షుడు బీ రామ్మోహన్‌రెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం మంగళవారం విచారించింది. 2018 నవంబరు 9న తెలంగాణ యువశక్తి పార్టీ రిజిస్టర్ అయ్యిందని, రిజిస్టరైన పార్టీకి ఉమ్మడి గుర్తు కేటాయించకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమని పిటిషనర్ వాదించారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల దాఖలు ప్రక్రియ పూర్తయినందున పార్లమెంట్ ఎన్నికల నాటికి గుర్తు కేటాయింపు అంశంపై విచారణ చేస్తామని ప్రకటించింది. ఈసీకి నోటీసులు జారీ చేసి విచారణను వాయిదా వేసింది.

ఆదిలాబాద్‌లో బీజేపీ నాయకుడిపై కేసు

ఎదులాపురం, నవంబర్ 14: ఆదిలాబాద్‌లో ఓ బీజేపీ నాయకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న ఫొటోను రాక్షసుడి లాగా మార్ఫింగ్ చేసి, బీజేపీ అభ్యర్థి పాయల్ శంకర్ బాణం వేసి సంహరిస్తున్నట్టు చిత్రీకరించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్టు డీఎస్పీ ఉమేందర్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పద్మావర్ రాకేశ్ తన ఫోన్‌లో జోగు రామన్న, పాయల్ శంకర్ ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. రెండు కులాలు, పార్టీల మధ్య చిచ్చుపెట్టి గొడవలు సృష్టించడానికి ప్రయత్నించాడు. స్థానికుడు వాగ్మారే ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాకేశ్‌పై వన్‌టౌన్‌లో కేసు నమోదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్యే మైనంపల్లిపై లోకాయుక్తలో కేసు

మల్కాజిగిరి, నవంబర్ 14 : మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతోపాటు ఆయన భార్య వాణి, కుమారుడు రోహిత్‌రావుపై లోకాయుక్తలో కేసు నమోదైంది. ఆయన అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడ్డాడని అడ్వకేట్ రామారావు ఇమ్మానేని గత నెల 31న ఫిర్యాదు చేయడంతో ఈ కేసు నమోదైంది. ఎమ్మెల్యే మైనంపల్లి కోట్ల రూపాయల అవినీతి సొమ్ము కూడబెట్టారని, గత ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన తన ఆస్తి విలువను కేవలం రూ.3 కోట్లుగా, మైనంపల్లి వాణి ఆస్తి విలువను రూ.50 లక్షలుగా చూపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కానీ, వారి వద్ద సుమారు రూ.20 కోట్ల విలువైన పద్దెనిమిది విదేశీ కార్లతోపాటు సొంత విమానాలు, రూ.కోట్ల విలువైన అరేబియా గుర్రాలు, విదేశీ పెంపుడు కుక్కలు, విలాసవంతమైన పలు వస్తువులు ఉన్నాయని తెలిపారు. వీటిపై వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. దీంతో మంగళవారం లోకాయుక్తలో ఈ ఫిర్యాదును పరిశీలించిన జడ్జి.. మైనంపల్లితోపాటు ఆయన భార్య, కుమారుడిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు.

వర్డ్ ఆఫ్ ద ఇయర్‌గా ఏఐ

న్యూఢిల్లీ, నవంబర్ 14: ఏఐ (కృత్రిమ మేధ) అనే పదానికి ఇప్పుడున్న అర్థం వేరు. తన మేధస్సుతో మనిషి నిర్వర్తించే విధులకు సరికొత్త మాడల్..'ఏఐ' అంటూ కొలిన్స్ డిక్షనరీ నిర్వచించింది. 'ఏఐ' అన్న పదాన్ని 2023 వర్డ్ ఆఫ్ ఇయర్‌గా ఎంపికచేసింది. టెక్నాలజీ, డిజిటల్ కల్చర్‌ను 'ఏఐ' ప్రభావితం చేసినంతగా మరోటి చేయలేదని పేర్కొన్నది. గత ఏడాది నవంబర్‌లో 'చాట్‌జీపీటీ'ని కనుగొన్నాక, ఏఐ పదం పెద్దఎత్తున ప్రాచుర్యంలోకి వచ్చింది. ఆన్‌లైన్‌లో కోట్ల మంది 'ఏఐ' గురించి తెలుసుకుంటున్నారు.

ఆదిలాబాద్‌లో బీజేపీ నాయకుడిపై కేసు

ఎదులాపురం, నవంబర్ 14: ఆదిలాబాద్‌లో ఓ బీజేపీ నాయకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న ఫొటోను రాక్షసుడి లాగా మార్ఫింగ్ చేసి, బీజేపీ అభ్యర్థి పాయల్ శంకర్ బాణం వేసి సంహరిస్తున్నట్టు చిత్రీకరించిన యువకుడిపై కేసు నమోదు చేసినట్టు డీఎస్పీ ఉమేందర్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పద్మావర్ రాకేశ్ తన ఫోన్‌లో జోగు రామన్న, పాయల్ శంకర్ ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. రెండు కులాలు, పార్టీల మధ్య చిచ్చుపెట్టి గొడవలు సృష్టించడానికి ప్రయత్నించాడు. స్థానికుడు వాగ్మారే ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాకేశ్‌పై వన్‌టౌన్‌లో కేసు నమోదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

దేశంలోనే తొలి బయోబ్యాంక్ ఏఐజీలో ప్రారంభం

3 లక్షల నమూనాలను 15 ఏండ్లు నిల్వచేసే సామర్థ్యం

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): దేశంలోనే తొలి బయోబ్యాంక్ హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానలో ప్రారంభమైంది. ఏఐజీ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ లెరోయ్ హుడ్ మంగళవారం దీన్ని ప్రారంభించారు. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఈ బయోబ్యాంక్ జ న్యు పరిశోధనలకు ఎంతో ఉపకరిస్తుందని, దీనిలో 3 లక్షలకు పైగా నమూనాలను ఏకంగా 15 ఏండ్లపాటు నిల్వ ఉంచవచ్చని డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్తు అవసరాల కోసం మానవ కణజాల నమూనాల సంరక్షణ, విశ్లేషణకు ఎంతో ఉపయోగపడే అత్యాధునిక బయోబ్యాంకును ఏఐజీ దవాఖానలో ప్రారంభించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

తిరుమలలో చిరుత ప్రత్యక్షం

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ) : తిరుమలలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. శ్రీవారి మెట్లమార్గంలో చిరుత సంచరించినట్టు భక్తులు చెబుతున్నారు. పులివెందులకు చెందిన భక్తులు మెట్లమార్గం వైపుగా వెళ్తుండగా.. చిరుత వేగంగా రోడ్డు దాటిందని చెప్పారు. దీంతో టీటీడీ అధికారులు అప్రమత్తమయ్యారు. కాలినడకన భక్తులను గుంపులు, గుంపులుగా అనుమతిస్తున్నారు. వాటర్‌హౌజ్ దగ్గర భక్తులను నిలిపి గుంపులుగా పంపుతున్నారు.

శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానం
కోనేరు వీధి, శివాజీ నగర్, సికింద్రాబాద్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

Rc. No. /2023/SVPD, తేది: -11.2023

శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానం, కోనేరు వీధి, శివాజీ నగర్, సికింద్రాబాద్ యొక్క టెండరు షెడ్యూళ్ళలో వివరించిన విధంగా ఒక (1) సంవత్సరం అనగా 01.01.2024 నుండి 31.12.2024 వరకు గల కాలానికి ప్రావిజన్స్ సరఫరా కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ల కోరబడుచున్నవి. వివరాల కొరకు దిగువ వెబ్‌సైట్: https://tender.telangana.gov.in దర్శించండి. తదుపరి వివరాల కొరకు మీరు దేవస్థానం అధికారులను ఫోన్ నం. 9248646564పై సంప్రదించవచ్చు.
గమనిక: ఈ టెండరు ప్రకటన ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించదు/ప్రభావితం చేయదు.
DIPR RO.No.8279-PP/CL/ADVT/1/2023-24, Dt: 09.11.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానము, దేవాదాయ-ధర్మాదాయ శాఖ
గ్రామం:దండు మల్కాపురం, మండలం: చౌటుప్పల్, జిల్లా: యాదాద్రి భువనగిరి
ఇ-మెయిల్:eo.andholmaisamma@gmail.com ఫోన్: 9948278478

లేఖ నెం. 22/యస్.ఎ.యం.టి./2023 సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన తేది: 13-11-2023

సదరు దేవస్థానంలో 2023-24 సంవత్సరమునకుగాను తేది: 17-12-2023 నుండి 16-12-2024 వరకు ఒక్క సంవత్సరమునకు 1) కొబ్బరి కాయలు, పూజ సామాగ్రి అమ్ముకొను హక్కు వేలము, 2) కిరాణా, జనరల్ స్టోర్ నిర్వహించుకొను హక్కు వేలము నిమిత్తం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం. ఒక్క సంవత్సరము కాలపరిమితి, తేది: 01-12-2023 నుండి 30-11-2024 వరకు 3) భక్తులకు టెంట్ హౌస్ సామాగ్రి సరఫరా చేయు హక్కు వేలము నిమిత్తము బహిరంగ వేలము కం సీల్డ్ టెండర్, తేది: 22-11-2023 రోజున నిర్వహించుటకు నిర్ణయించనైనది. పాల్గొనదలచినవారు టెండర్ షెడ్యూల్ ఇతర వివరాల కొరకు దేవస్థానము కార్యాలయంలో పని వేళలలో సంప్రదించగలరు. సదా శ్రీ అమ్మవారి సేవలో
DIPR RO.No. 8297-PP/CL/ADVT/1/2023-24, Dt: 13-11-2023 సం/- కార్యనిర్వహణాధికారి

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

[illegible]

క్ర. సం.	తాకట్టుఖాతా నెం.	రుణగ్రహీత పేరు	రుణం తేదీ	రుణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73022279	కరీముల్లా అన్సారీ	28-04-21	230000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
2	74055782	మహమ్మద్ నజీర్	14-03-23	98000	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
3	74049517	మల్లికేటి రాయి కుమార్	13-03-23	366000	0042-కీసర-హైదరాబాద్	24-11-2023 3.30 PM
4	73591443	శ్రీనివాస్ డి	29-06-22	69971	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
5	73398405	పయుద్ జాలాల్	28-01-22	64500	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
6	73343886	తంగేల సంపత్‌కుమార్ రెడ్డి	13-12-21	101000	0218-దిల్‌సుఖ్‌నగర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
7	74405713	గురం ప్రవీణ్ కుమార్	20-07-23	144400	0365-మియాపూర్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
8	74365053	మహమ్మద్ అజ్మల్ పాషా	13-07-23	80000	0365-మియాపూర్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
9	73265550	[illegible]	07-10-21	25000	0365-మియాపూర్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
10	72409567	మనంత్ కుమార్ పుష్కి	05-02-20	2049563	0377-జూబ్లీ హిల్స్ - సికింద్రాబాద్	22-11-2023 3.30 PM
11	74235699	వేంకటేశ్వర్లు బాయిని	29-05-23	335000	0416-గడ్డిఅన్నారం-హైదరాబాద్	23-11-2023 3.30 PM
12	73625372	కడవ మనీత్ కుమార్	16-05-22	203000	0416-గడ్డిఅన్నారం-హైదరాబాద్	23-11-2023 3.30 PM
13	74258538	వేంకటేశ్వర్లు బాయిని	05-08-23	175000	0416-గడ్డిఅన్నారం-హైదరాబాద్	23-11-2023 3.30 PM
14	73688472	గడ్డమాల మహేశ్	02-09-22	60000	0518-జడ్చర్ల	22-11-2023 3.30 PM
15	73355582	అప్పిచెట్టి రాజశేఖర్	21-12-21	148700	0642-S R నగర్ -హైదరాబాద్	22-11-2023 3.30 PM
16	74013354	సంతోష్ అంబటి	22-02-23	106000	0698-పేట్లబుర్జ్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
17	74211630	కొత్త జక్కయ్య	20-05-23	48500	0698-పేట్లబుర్జ్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
18	73300700	శ్రీధర్ పల్లె	03-11-21	380000	0811-రామచంద్రాపురం -హైదరాబాద్	24-11-2023 3.30 PM
19	73673546	షేక్ జాకీర్ పాషా	16-08-22	34400	0882-మహబూబ్‌నగర్	22-11-2023 3.30 PM
20	73818273	బాలాయత రెడ్డి	07-01-23	103000	1014-మహబూబ్‌నగర్-మహబూబ్‌నగర్	23-11-2023 3.30 PM
21	74066827	కె అశోక్ గౌడ్	20-03-23	79000	1014-మహబూబ్‌నగర్-మహబూబ్‌నగర్	23-11-2023 3.30 PM
22	73172737	పాలకుర్తి వెంకటయ్య బాలాయపల్లి	10-08-21	168000	1021-మియాపూర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
23	73172870	పాలకుర్తి వెంకటయ్య బాలాయపల్లి	10-08-21	103000	1021-మియాపూర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
24	73860076	గమ్మల రామేశ్వర్ రెడ్డి	27-12-22	100000	1031-రాజేంద్రనగర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
25	74489793	పయుద్ అమ్జాద్	29-08-23	185000	1041-కుత్బుల్లాపూర్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
26	74131841	పెనగంటి రాంబాబు	20-04-23	55000	1041-కుత్బుల్లాపూర్-హైదరాబాద్	22-11-2023 3.30 PM
27	73858805	బాలకి రవి	08-12-22	62000	1042-ఉప్పల్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
28	74125955	రాజా అన్వేష్	18-04-23	21400	1042-ఉప్పల్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
29	74386093	కోరవాడి ఇర్రప్ప	20-07-23	151000	1228-పటాన్‌చెరు-హైదరాబాద్	23-11-2023 3.30 PM
30	74463114	పాలోజు శ్రీధర్	17-08-23	315000	1564-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-11-2023 3.30 PM
31	74462776	పాలోజు శ్రీధర్	17-08-23	247000	1564-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-11-2023 3.30 PM
32	74154386	ప్రభాకర్ మన్న	29-04-23	109000	1564-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-11-2023 3.30 PM
33	73243312	బద్దం జ్యోత్స్న	22-09-21	66800	1564-శ్రీనగర్ కాలనీ-హైదరాబాద్	24-11-2023 3.30 PM
34	73360734	షకీల్ అఖిల్ ముస్తాఫ్	17-12-21	840000	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
35	73127774	మహ్మద్ అజ్మల్ రెహాన్	14-07-21	258000	1628-చార్మినార్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
36	74187930	సుజోయ్ పాల్ టంకస్	11-05-23	37000	1628-చార్మినార్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
37	73231321	బొప్పాని అరుణ	15-09-21	368000	1628-పేట్లబుర్జ్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
38	73822744	మహమ్మద్ అయాజుద్దీన్ ఖురేషి	21-11-22	56000	1628-పేట్లబుర్జ్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
39	73215274	బొడ్డు రాజేష్	08-09-21	267000	1630-జీడిమెట్ల	23-11-2023 3.30 PM
40	73671002	కాలిని కృష్ణ మురళి	23-08-22	60000	1638-అంబర్‌పేట	22-11-2023 3.30 PM
41	73221009	ఒగ్గు ప్రశాంత్	08-09-21	117169	1662-సిద్దిపేట	24-11-2023 3.30 PM
42	74226068	దుర్గా ప్రసాద్ బండి	25-05-23	342000	1990-హయత్‌నగర్	24-11-2023 3.30 PM
43	73318994	కింటి నాగ శ్రీనివాసులు	22-11-21	69000	1990-హయత్‌నగర్	24-11-2023 3.30 PM
44	74241417	ఫాతిమా మహర్ బాషా	31-05-23	475000	2083-బాత్ హౌస్ రోడ్డు నం.3ఇ, హైదరాబాద్	24-11-2023 3.30 PM
45	73751735	రంగం రాజలక్ష్మి	11-10-22	115000	2085-మలక్‌పేట-హైదరాబాద్	22-11-2023 3.30 PM
46	73696420	గోల్కి రామాచారి రెడ్డి	06-09-22	95000	2085-మలక్‌పేట-హైదరాబాద్	22-11-2023 3.30 PM
47	73320395	కట్ల రాజిత	22-11-21	200000	2296-భద్రాచలం	22-11-2023 3.30 PM
48	73724073	తంటాలపల్లి శ్రీనివాసులు	22-09-22	62000	2296-భద్రాచలం	22-11-2023 3.30 PM
49	73654874	మల్లిబోయినపల్లి శ్రీనివాసులు	11-08-22	98000	2302-అశ్వారావుపేట	24-11-2023 3.30 PM
50	74434269	బోయిని మధు	05-08-23	336000	2323-మణుగూరు	23-11-2023 3.30 PM
51	74037550	బోయిని మధు	04-03-23	150000	2323-మణుగూరు	23-11-2023 3.30 PM
52	73665167	పెంగల రాజ్ పవన్	20-08-22	139000	2354-కల్లూరు	22-11-2023 3.30 PM
53	73565121	లక్ష్మగోనియ శ్రీలత	10-08-22	43000	2398-వనపర్తి నగర్-హైదరాబాద్	23-11-2023 3.30 PM
54	74179830	తలకాయల జోసెఫ్ వివేకకుమార్	09-05-23	30000	2479-పద్మావతి నగర్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
55	73516976	ముస్కా బాలక్	09-05-22	30000	2604-యూసుఫ్‌గూడ-హైదరాబాద్	23-11-2023 3.30 PM
56	73627853	పొన్నాల వెంకట్రామలు (బాలాజీ - సర్వీస్)	25-07-22	70000	3328-భద్రాచలం	22-11-2023 3.30 PM
57	73443085	అన్నె దేవుడు	08-03-22	218000	3611-మణికొండ-హైదరాబాద్	22-11-2023 3.30 PM
58	73486494	అన్నె దేవుడు	18-04-22	91500	3611-మణికొండ-హైదరాబాద్	22-11-2023 3.30 PM
59	73447062	దొడ్డ లక్ష్మి కృష్ణ	11-03-22	434000	3777-హైదర్‌నగర్-హైదరాబాద్	24-11-2023 3.30 PM
60	73265397	ఇ రిందీ లాకర	07-10-21	714000	3885-KPHB కాలనీ కూకట్‌పల్లి-హైదరాబాద్	23-11-2023 3.30 PM
61	74353038	షేక్ లక్ష్మి రాజ్యం	10-07-23	199000	3885-KPHB కాలనీ కూకట్‌పల్లి-హైదరాబాద్	23-11-2023 3.30 PM
62	74333177	రాందాస్ ఆనంద్ రెడ్డి	03-07-23	248000	4111-హస్తినాపురం-హైదరాబాద్	22-11-2023 3.30 PM